# పంట నష్టపోయిన రైతులకు 25 వేలు పరిహారం చెల్లించాలి



6



ప్రజాజ్యోతి

ఖమ్మం

ఆదివారం 7-4-2024 పేజీలు : 6

# విస్తరిస్తున్న బర్డ్ ఫ్లూ

మానవాళిపై పగబట్టిన వైరస్‌లు

-కరోనా కంటే వేగంగా విస్తరిస్తోన్న బర్డ్ ఫ్లూ

ప్రమాదకరం అంటూ ఆందోళన



**ఖమ్మం ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :**
కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ చాలా ప్రమాదకరమని ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ హెచ్‌ఓడి డాక్టర్ జుగల్ కిషోర్ చెప్పారు.దీని కారణంగా మరణాల రేటు కోవిడ్ కంటే చాలా రెట్లు ఎక్కువ. అయితే బర్డ్ ఫ్లూ మానవ సంక్రమణ తక్కువగా ఉంటుంది. అంటే ఈ వైరస్ పక్షి నుంచి మనిషికి వ్యాపించినప్పటికీ ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించదు.అయితే కోవిడ్ చాలా త్వరగా సోకుతుంది.ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల వ్యాధులపై పరిశోధనలు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో తాజాగా బర్డ్ ఫ్లూపై కూడా ఓ పరిశోధన జరిగింది. పిట్స్‌బర్గ్‌లో బర్డ్ ఫ్లూపై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు ఈ వ్యాధిని పెద్ద ముప్పుగా అభివర్ణించారు. రాబోయే కాలంలో ఈ వ్యాధి భారీ సంఖ్యలో ప్రజలకు సోకే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బర్డ్ ఫ్లూ వైరస్ హెచ్5ఎన్1 చాలా వేగంగా విస్తరిస్తున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.

మిగతా 4లో...



# గంజాయి సరఫరా, ఆర్థిక మూలాలపై ఉక్కుపాదం

- అక్రమ ఫైనాన్స్ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి
- ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలకు సీజ్ చెయండి : మల్టీజోన్ ఐజీపీ ఏవీ.రంగనాథ్



**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 06, ప్రజాజ్యోతి** గంజాయి సరఫరా , ఆర్థిక మూలాలపై ఉక్కుపాదం మోపాలని మల్టీజోన్ ఐజీపీ ఏవి. రంగనాథ్ అన్నారు. నేర సమీక్ష సమావేశానికి మల్టీజోన్ – 1 ఐజీపీగా మొదటి సారిగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు విచ్చేసిన ఏవి. రంగనాథ్ ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్ష సమావేశం ఐజీపీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాల నిర్మూలనకు పటిష్ఠమైన చర్యలు తీసుకొవాలని, ప్రధానంగా సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులను సమన్వయం చేసుకొని కట్టడి చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అక్రమ ఫైనాన్స్ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని, పేద, మధ్య తరగతి ఆర్థిక అవసరాన్ని ఆసరాగా తీసుకుని అధిక వడ్డీలు,స్కీమ్ ల పేరుతో అమాయకుల నుండి డబ్బులు తీసుకొని ఇవ్వకుండా వేధిస్తునట్లు ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేయాలన్నారు. నగరంలో బైక్ ఫైనాన్స్ కిస్తీలు కట్టలేదని యువకుడిపై దాడి, దుర్మరణానికి కారణమైన ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లతో పాటు ఫైనాన్సర్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆదేశించారు. అక్రమర్జనకు అలవాటు పడిన భూకబ్జాదారులను వదిలిపెట్టవద్దని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెరుగుతున్న టెక్నాలజీ తగ్గట్టుగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో అనాలిసిస్ టీమ్ పటిష్ట పరచాలని సూచించారు.

### పలు కుటుంబాలను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు.కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో ముగ్గురు వ్యక్తుల్లో ఒకరైన కోటమర్తి ఖాళీబాబు మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.గాయపడిన ఇనపనురి అంజరావు కుమారుడు రవితేజను,సత్యం కుమారుడు చరణ్ లను కలసి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 5లో...

## మాస్ లైన్ మండల కార్యాలయం శంకుస్థాపన

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



కారేపల్లి, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సింగరేణి మండల కార్యాలయం కు అమరుడు గండి యాదన్న భవన్ గా నామకరణ చేసి శనివారం నాడు మండల కేంద్రమైన కార్య పల్లిలో ఆఫీస్ నిర్మాణాన్ని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని కార్యాలయ స్థలంలో ఎర్రజెండాని ఆవిష్కరించి కార్యాలయానికి యాదన్న స్మారక భవన్ గా నామకరణం చేశారు .ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ కామ్రేడ్ యాదన్న దశాబ్దాల కాలం పాటు ఈ ప్రాంత ప్రజల దైనందిన సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించాడని అనేకమందికి అండదండగా ఉన్నారని ఆయన స్మారకంగా ఆఫీస్ నిర్మాణం ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు . ప్రజ సమస్యలపై పోరాట కేంద్రంగా వర్ధిల్లాలని ఆయన అభిలాషించారు. యాదన్న పేరిట స్మారక భవన్ కు స్థలాన్ని దానంగా ఇచ్చిన బాణోత్ బాలు కు ఆయన విప్లవ వందనాలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ప్రజల తరపున నిజాయితీగా పోరాడేందుకు కమ్యూనిస్టుల అవసరమని ఇలాంటి కమ్యూనిస్టులకు ఒక కేంద్రం కూడా అవసరమని ఈ విప్లవ కేంద్రం నుండి మండల ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించేందుకు అణువుగా మారాలని ఈ భవన నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆదుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ యాదన్నస్మారక భవనం నుండి మండలంలో ఉన్న ప్రజలందరికీ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల కేంద్రంగా అభివృద్ధి కావాలని అన్నారు. యాదన్న జీవితాంతం అట్టడుగు వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని ఆరోగ్యాన్ని కుటుంబాన్ని సైతం వదిలి పని చేశాడని ఆయన చేసిన త్యాగం మరవకుండా మనందరం ప్రజల తరఫున పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్ర అరుణ, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, నాయని రాజు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, శివలింగం, జాటోత్ కృష్ణ, గుమ్మడి సందీప్, రాకేష్, వడ్డే వెంకటేశ్వర్లు, తేజ నాయక్, సత్తిరెడ్డి, వీరన్న, గుమ్మడి సరోజిని, నాగేశ్వరరావు, యాకోబు షావలి, యాదన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధును సద్వినియోగం చేసుకుంటున్నాం

### వాస్తవాలను వక్రీకరించి ఆరోపణలు చేయవద్దు



కారేపల్లి, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి: దళిత బంధు పథకం కు సంబంధించి నిబంధనలకు అనుగుణంగానే యూనిట్లు మంజూరయ్యాయని వాటిని సక్రమంగానే వినియోగిస్తున్నా మని లబ్ధిదారులు చెవుల చందు, పప్పుల నిర్మల, ఎర్రబెల్లి రామారావు, తిప్పారపు వీరబాబు, చిలుమల విజయ్, మర్రి నాగేశ్వరరావు అన్నారు.సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో నియోజకవర్గ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ నిర్ణయం మేరకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని మీము ఎవరికి ఎలాంటి పైకము ఇవ్వలేదని తెలిపారు ఇటీవల ఓ పత్రిక లో వచ్చిన కథనం మేరకు ఖమ్మం ఎమ్మెల్సీ ప్రమేయం ఉందని వచ్చిన ఆరోపణలలో నిజం లేదని తెలిపారు. మాకు యూనిట్ కి సంబంధించి 9 లక్షల 99 వేల రూపాయలు మంజూరయ్యాయని లబ్ధిదారుల ఎంపిక కూడా పారదర్శకంగానే జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన యూనిట్ల కనుగుణంగా హోటల్ నిర్వహణ, బ్యాటరీ షాప్, టైలరింగ్, వ్యవసాయం పాడి గేదలు, టెంట్ హౌస్ ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా మా కుటుంబాలను పోషించు కుంటున్నామని పేర్కొన్నారు.

# ముస్లింకు తోఫా వితరణ

### మాజీ వార్డు మెంబర్ ఎస్కె గౌస్ ఉద్దీన్



కారేపల్లి, ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని ముస్లింలకు బీఆర్ఎస్ పైరా నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ, సింగరేణి గ్రామపంచాయతీ 10 వ వార్డు మాజీ సభ్యులు ఎస్కె.గౌసుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పేద ముస్లింలకు నిత్యావసర వస్తువులు(తోఫా) అందజేశారు. రంజాన్ మాసంను పురస్కరించుకోని కారేపల్లిలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌసుద్దీన్ నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత ఎండీ.బాబు, ముస్లిం పెద్ద సాధిక్ అలీలు మాట్లాడుతూ జీవితంలో ఎంతసంపాధించింది, ఎంత దాచింది ముఖ్యంకాదని, మంచి పనులు ఏమి చేశామనేదే మిగులుతాయన్నారు. అకలిని అర్థం చేసుకోవటానికే భగవంతుడు ఉపవాస దీక్షచేయాలని ప్రబోధించారన్నారు. అల్లా కరుణకు సహనం కావాలని, సహనంతోనే అల్లా ప్రసన్నం సాధ్యమన్నారు. గౌసుద్దీన్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో గౌసుద్దీన్ ఇంటింటి తిరిగి చేసిన సేవలు మరవలేని యన్నారు. ప్రతిసంవత్సరం రంజాన్ కు పేద ముస్లింలతో పాటు ఇతర పేదలకు సాయం చేస్తూ దాతృత్వం చాటుకుంటున్నారని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ముస్లిం పెద్దలు నసీరుద్దీన్, ఖలీలుల్లాఖాన్, చాంద్ పాషా, ఖైరుద్దీన్, అఫ్జల్‌మియా, మున్వర్, సద్దాం, సోమందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతం



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి

ఓటరుగా నమోదు, ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటుహక్కు అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటుహక్కు పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, స్వచ్ఛతా ఆటోలు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలన్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చూడాలన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. నియోజకవర్గ ప్రధానకార్యస్థానాల్లో 2కె రన్ లు నిర్వహించి, యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. నేలకొండపల్లి, ఖిల్లా తదితర చారిత్రక స్థలాల్లో స్వీప్ కార్యాచరణ చేయాలన్నారు. పెట్రోల్ బంక్ లు, పోస్టాఫీసులు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, పెద్ద వాణిజ్య సముదాయాల్లో సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రచార స్టాండీలు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రచార సంబంధ బ్యాడ్జీలు, టూ వీలర్ స్టిక్కర్లు రూపొందించి అందజేయాలన్నారు. హైస్కూలు, కళాశాలల్లో మాక్ పోల్ చేపట్టి, అవగాహన కల్పించాలన్నారు. క్విజ్ తదితర కాంపిటీషన్లు నిర్వహించాలని, ప్రతి ఉత్సవాల్లో ఓటు శీర్షికను చేర్చాలన్నారు. సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటుచేయాలన్నారు. సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని, ఇదివరకే డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైళ్లలో సి-విజిల్ యాప్ ఉన్నది లేనిది పరిశీలించాలని అన్నారు. ఎల్ఇడి వాహనాలు, మెస్సేజ్ బ్లాకుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పట్టణాల్లో వాల్ పెయింట్స్ చేపట్టాలన్నారు. విద్యార్థులచే ఇట్టి పెయింటింగ్ వేయించాలన్నారు. గ్రానైట్, రైస్ మిల్లర్లు, వర్కర్లు, ఎస్ హెచ్ జి మహిళలతో ఓటర్ అవగాహన ఫోరమ్ సమావేశాలు చేపట్టాలన్నారు. ఎన్ఎస్ఎస్ లను ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. వచ్చే రెండు వారాలు పూర్తిగా స్వీప్ కార్యాచరణ పై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అర్హతగల ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, ఆర్సీఓ లు ప్రత్యూష, అరుణకుమారి, సిఎంఓ రాజశేఖర్, మునిసిపల్ కమిషనర్లు వేణు, షఫీయుల్లా, రవి బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల సరిహద్దులను పరిశీలించిన సీఈవో

కారేపల్లి, ఏప్రిల్ 6: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల జిల్లా పరిషత్ పాఠశాలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాలకు సంబంధించిన స్థలం సరిహద్దులను శనివారం ఖమ్మం జిల్లా పరిషత్ సీఈవో వినోద్ పరిశీలించారు. మన ఊరు మనబడి పథకం కింద జిల్లా పరిషత్ పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు సంబంధించి నిధులు మంజూరు అయ్యాయి అయితే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టే క్రమంలో సరిహద్దుల వివాదం తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో పాఠశాలకు సంబంధించి గతంలో సర్వేలకు అనుగుణంగా కాంపౌండ్ వాల్ ఏర్పాటు జరిగేలా పరిశీలించాలని ఎంపీడీవో, ఎమ్మార్వో లకు కు సూచించారు. కాంపౌండ్ వాల్ లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాల స్థలంలో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోవడంతో పాటు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారాయి ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులు గుర్తించి పాఠశాల సరిహద్దుల వివాదం ఓ కొలిక్కి రానున్నదని మండల ప్రజలు ఆశిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి. సురేందర్, ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, సింగరేణి సెక్రటరీ ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ నీటిని పరిశీలించిన ఐబీ అధికారులు



**ముదిగొండ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)** మండలంలోని యడవల్లి వద్ద సాగర్ కాలువను ఐబి,పోలీస్ అధికారులు శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించి నీటిని పరిశీలించారు.మండలంలోని త్రాగునీటి ఎద్దడును నివారించాలని ప్రభుత్వము సాగర్ జలాలను విడుదల చేసింది.ఈజలాలను సద్వినియోగం చేసేందుకు అధికారులు పర్యవేక్షణ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ శ్రీధరస్వామి,ఆర్డబ్ల్యూఎస్ డీఈ నరసింహారావు, ఎన్ఎస్పి ఏఈ ఎల్ భగీరథబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాంస్కృతిక కళాకారుడు బజారయ్య మృతి

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి :**



మండల పరిధి లోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సాంస్కృతిక కళాకారుడు గోకనపల్లి బజారయ్య 85 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తన స్వగ్రామంలో గుండెపోటుకు గురై మృతి చెందాడు బజారయ్య చిన్నతనం నుండి రామాయణం, మహాభారతం నాటికల్లో ప్రదర్శనలు భజనలు ఇచ్చి అనేక ప్రాంతాల్లో ప్రజల ఆదరాభిమానాలు పొందారు మృతుడికి ఐదుగురు కుమార్తెలు భార్య కలదు మృతి వార్త తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించి మనోధర్యం కల్పించారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి : మండల పరిధిలోని మేడిదపల్లి, పిండిప్రోలు, కాకరవాయి గ్రామపంచాయతీ లలో ప్రత్యేక అధికారులు ఎంపీఓ రాజేశ్వరి, అంగన్వాడి సిడిపిఓ బాల త్రిపుర సుందరి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పల్లెల్లో పగటి పూట అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో గ్రామంలో ప్రజలకు బాటసారులకు దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామాల్లో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మేడిదపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సాలే ఉపేందర్, ఎంపీటీసీ ఎర్ర పుష్పలత, పిండిప్రోలు గ్రామపంచాయతీ కార్యదర్శి బాలాజీ, ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు, కాకరవాయి పంచాయతీ కార్యదర్శి పావని గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





### భృణ హత్యలు, లింగ నిర్ధారణ చేస్తున్న హాస్పిటల్స్

# యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పిఓడబ్ల్యు,పి వై ఎల్సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్**




**ఖమ్మం ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి.** కడుపులో ఆడపిల్ల అవగానే భృణ హత్యలు జరుగుతున్నాయని, దంపతుల బలహీనతని ఆసరాగా చేసుకొని లింగ నిర్ధారణ చేయడం జరుగుతుందని కొందరు డాక్టర్లు కూడా ఆందోళన వ్యక్తపరిచారని, నేడు ఖమ్మం నగరంలో భృణహత్యలు జరుగుతున్నాయని, ఆడపిల్ల మనుగడే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉందని ఆడపిల్ల అనగానే అబార్షన్ చేసి 50 వేల నుండి లక్ష రూపాయలు దాకా తీసుకుంటూ దోపిడీ చేస్తున్నారని వక్తలు విమర్శించారు. ఆడపిల్ల అయితే చదివించాలనీ,సమాజానికి ఉపయోగపడాలని, కానీ, ఆడపిల్ల అంటేనే కష్టంగా ఉన్న పరిస్థితియనీ, ఖమ్మంలో ఈ మధ్యకాలంలో కొన్ని హాస్పిటల్స్ ను సీజ్ చేశారని అయినప్పటికీ మళ్లీ కొద్ది రోజులకే హాస్పటల్స్ ను నడుపుతున్న పరిస్థితి ఉందనివారు ఆవేదన వ్యక్తం చేశారు. కడుపులో మగపిల్లాడు అయినప్పటికీ ఆడపిల్ల అని చెప్పి అబార్షన్ చేస్తున్న పరిస్థితిని వీడు చూస్తున్నానని ఆడ మగ నిష్పత్తిలో కూడా ఆడపిల్లల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలో 20 సంవత్సరాల నుండి భృణ హత్యలు చేస్తూ,లింగ నిర్ధారణలు నిర్వహిస్తూ వైద్య వ్యాపారానికి తెరదించారని, ఆనాటి నుండి ఈనాటి వరకు అదే పరిస్థితి కొనసాగుతుందని, భృన హత్యలు,లింగ నిర్ధారణలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని వారు ఆవేదన చెందారు. లింగ నిర్ధారణ పై హాస్పిటల్స్ దోపిడీ నిరంతరంగా కొనసాగుతూ ఉందని, దానికి లోపాలు చాలానే ఉన్నాయని,ప్రభుత్వం యంత్రాంగం పక్కద్బదిగా పనిచేయాలని ఆడపిల్లలను చంపడం అనేది ఒక రుగ్మత అని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రజలలో చైతన్యం పర్చే కార్యక్రమాలు జరగాలని, శిశు మరణాలు ఏ వర్గంలో ఎక్కువగా ఉన్నాయో అక్కడ చైతన్య పెంచాలని ఒక ఉద్యమం లాగా మహిళా సంఘాలు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సోషల్ అవేర్నెస్ కార్యక్రమాల ద్వారా పల్లెల్లో చేతను తీసుకురావచ్చు అని వారు అభిప్రాయపడ్డా రు. గర్భస్థ ఆడ శిష్యుల అర్చక వ్యతిరేకంగా మాస్ క్యాంపెయిన్ చేయాలని ఆడపిల్ల అనగానే చులకన భావం పోయే విధంగా ఉద్యమాలు చేయాలని వారు అభిప్రాయ పడ్డారు. ప్రకృతి నియమాల ప్రకారం వెయ్యి మంది పురుషులకు 550 మంది స్త్రీలు ఉండాలనీ, కానీ దానికి భిన్నంగా స్త్రీల సంఖ్య గణనీయంగా తగ్గిందని, స్త్రీ పురుషుల సమాత్వంపై వివక్షత కొనసాగుతుందని ఉమ్మడి పోరాటాలు నిరసనలు ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అమ్మవారి అభిప్రాయపడ్డారు. ఈ సమస్యను ఇంతటితో ఆపకుండా ముందుకు తీసుకొని పోయి ప్రభుత్వాలను కదిలించాలని వారు అభిప్రాయపడ్డారు. భృణ హత్యలలో ఆడ శిశు వుని చంపుతన్నా చట్టాలు కూడా నిర్వీర్యం అవుతున్నాయని, చట్ట సవరణలు జరుగుతున్న వారిపై శిక్ష పడిన పరిస్థితి ఉందని, నేనున్న చట్టాలన్నీ నేరస్తులకు చుట్టాలు అయినాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నిర్మూలన చేయుటకు ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని, ప్రభుత్వాలు కూడా కొత్త చట్టాలను భృణ హత్య లకు, లింగ నిర్ధారణకు పాల్పడ్డ హాస్పిటల్స్ ల్యాబ్ల నిర్వాహకుల పై కఠినంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలుగా డాక్టర్ వై రవీంద్రనాథ్, విద్యావేత్త పి రవి మారుతి, స్పర్శ అధ్యయన కేంద్రం బాధ్యులు కాకి భాస్కర్, ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యూ )రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏ ఐ పి కె ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయల చంద్రశేఖర్, పౌర హక్కుల సంఘం (సి ఎల్ సి )జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీష గ్రామీణ వైద్యుల సహాయక సంఘం రాష్ట్ర నాయకులు పిట్టల నాగేశ్వరరావు, లెక్చరర్ ఆర్ కీర్తితదితరులు ప్రసంగించారు. పి ఓ డబ్ల్యు రాష్ట్ర కోశాధికారి టీ ఝాన్సీ, జిల్లా అధ్యక్షురాలు జి లలిత, జిల్లా సహాయ కార్యదర్శి పి శోభ, జిల్లా నాయకురాలు జి సరోజినీ, శీలం పూ లమ్మ, బందెల లలిత, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి** ఖమ్మం నగరంలోని 26వ డివిజన్ 229 బూతు నందు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది . జిల్లా అధికార మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం ఈరోజు విశ్వ గురువుగా రూపొందించే రోజులు దగ్గర్లో ఉన్నాయని ఎటువంటి అవినీతి మచ్చలేని ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఉండటం వలన భారత ఖ్యాతి చాటి చెప్తున్నారని పార్టీ రూపకర్తలు శ్యాం ప్రసాద్ ముఖర్జీ మరియు దీన్ దయాల్ ఉపాధ్యాయ అటల్ బిహారీ వాజ్పేయి విశాలమైన ఆలోచనతోటి ఈరోజు భారతీయ జనతా పార్టీ దినదిన ప్రవర్తనమగుదు ఒకే జాతి ఒకే చట్టం ముందుకు పోతూ ప్రపంచ దేశాలలో భారతదేశం ఆర్థిక వ్యవస్థలో మూడో స్థానానికి ఎదిగిందని కారణం మన ప్రధానమంత్రి మోడీ గారిని కొనియాడటం జరిగినది . అదేవిధంగా ఖమ్మం జిల్లాలో నలుమూలలా కూడా ఖమ్మం నుంచి సూర్యాపేట మరియు ఖమ్మం నుంచి మధిర ఖమ్మం నుంచి మహబూబాబాద్ నియోజక వర్గాలకు అనేక జాతీయ రహదారులు నిర్మించిన ఘటన మోడీ గారికే దక్కుతుందని 60 సంవత్సరాలలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలలో ఎటువంటి అవినీతి లేకుండా సబ్ కాసాత్ సబ్కా వికాస్ అనే మూల మంత్రం తోటి మరొక్కసారి ప్రధానమంత్రిగా 400 సీటు గెలిచి మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ అవుతారని అదేవిధంగా మన భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ గెలిస్తే ఖమ్మం కూడా అభివృద్ధి బాటలో ముందుకు పోతుందని కాంగ్రెస్ 6 గ్యారంటీలు నీటి మీద మూటలేగా మిగిలాయని అవినీతిలో కుంభకోణాల్లో కూరుకుపోయిన కాంగ్రెస్ పార్టీని కుటుంబ పార్టీ అయిన బి ఆర్ ఎస్ ను కూకటివేలతో లేపాలని ఈ పార్టీలు గెలిచిన ప్రజలకు అభివృద్ధి శూన్యమే అని భారతీయ జనతా పార్టీ మాత్రమే గెలిస్తే అభివృద్ధికి బాటలు పడతాయని ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఖమ్మం నగరంలో కాషాయ జెండా ఎగరవేయాలని అందరం తోడ్పడాలని కోరడం జరిగినది . ఈ కార్యక్రమంలో 229 బూత్ అధ్యక్షులు మారుతి శేష ఫణి కుమార్ శర్మ పతాక ఆవిష్కరణ చేయడం జరిగినది

# చలో తుక్కుగూడ... సభను విజయవంతం చేయాలి

**చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు**





**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి :**
మండల పరిధి లోని తిరుమలాయపాలెం, పిండిప్రోలు, పాపాయి గూడెం, కొక్కిరేణి, దమ్మాయిగూడెం, పాతర్లపాడు, జల్లేపల్లి, కాకరవాయి గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఛలో తుక్కుగూడ సభకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చావా శివరామకృష్ణ మాట్లాడు తూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఛలో తుక్కుగూడ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారని అన్నారు. అందులో భాగంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యార్ధి ఎవరైనా అత్యధిక మెజారిటీతో గెలిపించడం ఖాయమని చావ శివ రామకృష్ణ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్, పోట్ల కిరణ్, జాల కిరణ్, పోట్ల ప్రవీణ్, గుగులోత్ వీరన్న, రాయిండ్ల సుందరయ్య, కొమ్ము భాస్కర్, పీడియాల నవీన్, ఇస్లావత్ ఎంటెక్ రవి, తాటికొండ కిరణ్, పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగం నుంచి ఓటరు అవగాహన కార్యక్రమం




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి**
మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ కోరారు. శనివారం లకారం టాంక్ బండ్ వద్ద జిల్లా యంత్రాంగంచే ఓటరు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఓటు ఎంతో కీలకమైందని మీరు ఖమ్మం ఎంపీ ని ఎన్నుకుంటే ఎంపీలంతా కలిసి ప్రధానమంత్రిని ఎన్నుకుంటారని పేర్కొన్నారు. దేశాన్ని శాసించే ప్రధాని ఎవరు ప్రభుత్వం ఏది అనేది మీ ఓటు ద్వారానే తెలుస్తుందన్నారు. మన దేశ భద్రత ఎలా ఉండాలి ఫారెన్ పాలసీ ఎలా ఉండాలి అనేది కూడా ప్రధానమంత్రి స్థాయిలో నిర్వహిస్తారు అన్నారు. ప్రతి ఒక్క ఓటు ముఖ్యమే అన్నారు. ఓటు హక్కు ఉన్న వారు తప్పకుండా ఓటర్ లిస్టులో తమ పేరు ఉందో లేదో తెలుసుకోవాలన్నారు. మరో వారం రోజులు కొత్త ఓట్లకు నమోదుకు అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేరిణి తాండవం నృత్యం, ఆర్కెస్ట్రా, మిమిక్రి, సంగీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ కలెక్టర్స్ మయాంక్ సింగ్, యువరాజ్, ఆర్డిఓ జి.గణేష్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పనా అధికారి కె. శ్రీరామ్, పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విస్తరిస్తున్న బర్డ్‌ఫ్లూ... మొదటపేజీ తరువాయి

**బర్డ్ ఫ్లూ అంటే ఏమిటి?**
రాజస్థాన్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ ఎన్ఆర్ రావత్ హెచ్5ఎన్1 ఇన్ఫ్లుఎంజా వైరస్ వల్ల బర్డ్ ఫ్లూ వస్తుందని వివరించారు. ఈ వైరస్ పక్షుల మధ్య వ్యాపిస్తుంది. వాటి శ్వాసనాళాలపై దాడి చేస్తుంది. ఈ కారణంగా పక్షులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతాయి. సరైన సమయంలో చికిత్సను అందించకపోతే అవి చనిపోతాయి. ఈ వైరస్ పక్షుల మలం, లాలాజలం ద్వారా ఒకదానికొకటి వ్యాపిస్తుంది. దీని ఇన్ఫెక్షన్ రేటు చాలా ఎక్కువగా ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ వైరస్ లక్షలాది పక్షులకు సోకుతుంది. వాటి మరణానికి కారణమవుతుంది.

**బర్డ్ ఫ్లూ మనుషులకు ఎలా వ్యాపిస్తుంది?**
బర్డ్ ఫ్లూ సోకిన పక్షుల నుంచి మనుషులకు వ్యాపిస్తుందని డాక్టర్ రావత్ వివరించారు. పక్షుల చుట్టూ నివసించే, పౌల్ట్రీ ఫామ్‌లలో పనిచేసే వ్యక్తులు ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. బర్డ్ ఫ్లూ పక్షి మలం పడిన ప్రాంతాల్లో తిరిగే మానవులకు వ్యాపిస్తుంది. దీని వల్ల దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. కొన్ని సందర్భాల్లో ఇది న్యుమోనియాకు కూడా కారణం అవుతుంది. సకాలంలో చికిత్స చేయకపోతే, మరణం సంభవించవచ్చు.

**ఇది కోవిడ్ కంటే ప్రమాదకరమా?**
కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ చాలా ప్రమాదకరమని ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ హెచ్ఓడి డాక్టర్ జుగల్ కిషోర్ చెప్పారు. దీని కారణంగా మరణాల రేటు కోవిడ్ కంటే చాలా రెట్లు ఎక్కువ. అయితే బర్డ్ ఫ్లూ మానవ సంక్రమణ తక్కువగా ఉంటుంది. అంటే ఈ వైరస్ పక్షి నుంచి మనిషికి వ్యాపించినప్పటికీ.. ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించదు. అయితే కోవిడ్ చాలా త్వరగా సోకుతుంది.ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినా అది మరొకరికి వ్యాపించే అవకాశాలు తక్కువ. అటువంటి పరిస్థితిలో, కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ పెద్ద అంటువ్యాధిగా మారే ప్రమాదం తక్కువ. డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ భారతదేశంలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ప్రతిసారీ ఈ వ్యాధి అదుపులోకి వస్తుంది. అటువంటి పరిస్థితిలో భయపడాల్సిన అవసరం లేదు. బర్డ్ ఫ్లూ చరిత్రలో మానవులలో దాని సంక్రమణ కేసులు చాలా తక్కువ. అటువంటి పరిస్థితిలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ ప్రజలు ఈ వ్యాధి లక్షణాల గురించి తెలుసుకోవడం, దానిని నివారించడం చాలా ముఖ్యం.

**మానవుల్లో కనిపించే లక్షణాలు**

తలనొప్పి
రివర్స్ కండరాల నొప్పి
జ్వరం
శ్వాసకోశ ఇబ్బంది

బర్డ్ ఫ్లూకి ఏదైనా నివారణ ఉందా?
బర్డ్ ఫ్లూకు తగిన మందు లేదని, కేవలం లక్షణాల ఆధారంగానే రోగికి చికిత్స అందిస్తున్నామని డాక్టర్ కిషోర్ చెప్పారు. అయితే బర్డ్ ఫ్లూ నివారణ సులభంగా చేయవచ్చు. దీని కోసం బర్డ్ ఫ్లూ సోకిన పక్షితో సంబంధం లేకుండా ఉండటం ముఖ్యం. పక్షి దగ్గరికి వెళ్లినా అతను %గ్లాజు% కిట్ ధరించాలి. చికెన్ తింటుంటే బాగా ఉడికించాలి. క్రమం తప్పకుండా చేతులు కడుక్కోండి. ఫ్లూ లక్షణాలు కనిపిస్తే చికిత్స పొందండి.

# చిన్నారులను ఆశీర్వదించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**తల్లాడ, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి న్యూస్):**
తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిశెట్టి నాగన్న (నాగేశ్వరరావు) మనవరాలు ఓనీలా అలంకరణ వేడుక ఖమ్మంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, వేమిశెట్టి నాగేశ్వరరావు, పొన్నం కృష్ణయ్య, వేమిశెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండలో చలివేంద్రం ప్రారంభం



**ముదిగొండ ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)**
మండల కేంద్రమైన ముదిగొండ ప్రధాన రహదారి కూడలి వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముదిగొండ పంచాయతీ ప్రత్యేక అధికారి,ఎంపిడిఓ ఎస్ శ్రీధరస్వామి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజా సౌకర్యార్థం చలివేంద్రం గ్రామపంచాయతీ వారు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ డిఈ నరసింహారావు,ఎంపిఓ పి.సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి పి.సంపత్,పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోకినేపల్లిలో ఎరువుల దుకాణం పరిశీలన



**ముదిగొండ ఏప్రిల్06(ప్రజాజ్యోతి)**
మండలపరిధిలో గోకినేపల్లి ఎరువుల దుకాణాన్ని మధిర ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు శనివారం సందర్శించారు. ఈసందర్భంగా దుకాణంలోని ఎరువులను పరిశీలించి,షాపు స్టాక్ రిజిస్టర్ లను ఆయన తనిఖీ చేశారు.రైతులకు నాణ్యమైన ఎరువులను పంపిణీ చేయాలన్నారు. నకిలీ ఎరువులను రైతులకు పంపిణీ చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.ఆయన వెంట ఏఈఓ ఎ మౌనిక ఉన్నారు.

## జనజాతర బహిరంగసభకు బయలుదేరిన పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు



**పెనుబల్లి, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ నందు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ జనజాతర సభకు, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయిదయానంద్ ఆదేశాల ప్రకారం పెనుబల్లి మండలం నుంచి భారీగా పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు.

## మారెళ్ళ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు




**తల్లాడ, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి న్యూస్)**
హైదరాబాదులోని జన జాతర తుక్కుగూడ బహిరంగ సభకు తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గోపాలపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలోలి కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో జండాను మారెళ్ళ మల్లికార్జున రావు తో పాటు మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఇంచార్జ్ తాళ్ల వెంకటేశ్వర్లు జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారా ఫ్రాన్సిస్, కొంగల లక్ష్మయ్య, గొడ్ల రవి, గొడ్ల ప్రసాద్, గొడ్ల కోటి, ఇసనపల్లి బాబు, కొత్తపల్లి విజయ్, గొడ్ల రాకేష్, బోల్లేపోగు నరసింహారావు, గొడ్ల ప్రభాకర్ రంగ,కొత్తపల్లి వెంకటయ్య, కందుల రామకృష్ణ, రెంటపల్లి రాంబాబు, నరేష్,కొంగల యాకోబు, అన్నమయ్య, జనార్దన్, తిరపత రావు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

### తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు



**తల్లాడ, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి న్యూస్):** ఉద్యోగాలు సాధించిన వారిని యువత స్ఫూర్తిగా తీసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సూచించారు. గురుకుల ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన అన్నారుగూడెం గ్రామానికి చెందిన తోట కృష్ణారావు, నీలం రాజేశ్వరి, సుధా బ్రహ్మేంద్రకు శనివారం ఆయన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులుదొడ్డ చిన్న శ్రీనివాస్ రావు, మారెళ్ళ దేవేంద్ర, తుమ్మలపల్లి వెంకటయ్య, బాలప్పుట మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసరావు, ఎస్సీ సెల్ తల్లాడ మండల ఉపాధ్యక్షులు ఇస్లపల్లి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి**
ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, నిఘాతో పరిరక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి, అట్టి వాటిపై భూ రక్షణా బృందాలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్ధీకరణ జీవో 59 లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయిన చోట వెంటనే స్థలాలు స్వాధీనం చేసుకొని, ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలని, ప్రతి ప్రభుత్వ స్థలం పరిరక్షణ చేయాలని అన్నారు. సర్వే నెంబర్ 37 లో స్వాతంత్ర్య సమరయోధులు, ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన 439 ప్లాట్లలో ఓపెన్ ప్లాట్లు 267, తాత్కాలిక నిర్మాణాలు 54, శాశ్వత నిర్మాణాలు 11, బేస్ మెంట్ లు 106, పాక్షిక నిర్మాణాలు 1 ఉన్నట్లు, వీటిపై సమగ్ర విచారణ జరిపి, అసైన్డ్ దారులకు చట్టప్రకారం నోటీసులు ఇచ్చి, ఆధారాలతో హాజరుకు తెలుపాలన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్ లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు. టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో 33 ఇండ్లకు తాళాలు, 20 ఇండ్లు అద్దెకు, ఒక ఇల్లు అమ్మడం



జరిగిందని, వీటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలు గుర్తించి తొలగించాలన్నారు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాల విషయమై ఫాలో అప్ చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ భూముల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, అన్యాక్రాంతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో రంజాన్ ఈద్ కా తోఫాల పంపిణీ

- ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ మధిర వారి ఆధ్వర్యంలో
- పెద్ద ఎత్తున తోఫాల పంపిణీ కార్యక్రమం - భవిష్యత్తులోను సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహణ
- ముస్లిం సోదరులు రంజాన్ పండగ ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలి





**మధిర ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి**
రంజాన్ ఈద్ కా తోపాల పంపిణీ కార్యక్రమము శనివారం మధిర జామియా మసీద్ నందుగల షాదీ ఖానా లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మధిర మండలము నుండి పేద ముస్లిం సోదర సోదరీమణులకు 500 మందికి ఈద్ తోఫాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన లభించినది. ముస్లిం మత పెద్దలు మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పేద ముస్లిం కుటుంబాల వారు పెద్ద ఎత్తున హాజరు కావడంతో కార్యక్రమం విజయవంతం అయింది ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ ముదిగొండ మండలం నందు 300 మందికి ఈద్ తోఫాలను బోనకల్ మండలం నందు 300 మందికి ఈద్ తుఫాను మధిర మండలమునందు 500 కుటుంబాలకు ఈద్ తోఫాలను మధిర పట్టణమునందు 200 కుటుంబాలకు ఈద్ తోఫాలను ఎర్రుపాలెం మండలము నందు 300 కుటుంబాలకు ఈద్ తోపాలను మొత్తంగా 1600 కుటుంబాలకు పెద్ద ఎత్తున ఇద్ తోఫాలను మధిర నియోజకవర్గ స్థాయిలో పంపిణీ చేయడం జరిగినదని వారి సందర్భంగా తెలియజేశారు భవిష్యత్తులోనూ ఇదే విధంగా సామాజిక సేవ దృక్పథంతో ముస్లిం మైనార్టీలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టదల్చామని అందరి సహాయ సహకారాలు కమిటీకి అందించినచో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ముస్లిం సమాజానికి మరింత సేవా అందించడానికి ముస్లిం ఐక్య సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో ఆనందోత్సాహాలతో పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవాలని తెలియచేసినారు. ఈ సమావేశమునందు సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, సహాధ్యక్షులు షేక్ హుస్సేన్ (కాంట్రాక్టర్), ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, కోశాధికారి షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, మండల కమిటీ అధ్యక్షులు షేక్ గాలిబ్, సహాధ్యక్షులు మహమ్మద్ జమీర్, షేక్ సైదులు సెక్రెటరీ షేక్ జాకీర్ హుస్సేన్, కోశాధికారి పెద్దలు షేక్ మీరా సాహెబ్, షేక్ మహబూబ్ సుభాని, సయ్యద్ కరీం, షేక్ హైదర్, షేక్ మొహిద్దిన్ మరియు తదితర ముస్లిం సంఘ కమిటీ పెద్దలు కమిటీ సభ్యులు పలువురు ముస్లిం కుటుంబాల వారు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను .. (మొదటిపేజీ తరువాయి)

త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే ఇటీవల కడుపునొప్పి ఆపరేషన్ చేయించుకున్న బొక్క వెంకటేశ్వర్లు ను కలిసి వారి ఆరోగ్య పరిస్తితి గురించి తెలుసుకున్నారు.వారి వెంట గ్రామ బిఆర్ఎస్.నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్ దొడ్డపునేని రవి,కుక్కా వెంకటేశ్వర్లు,పైళ్ల విశ్వనాథం, బోగినబోయిన, ఇనపనూరి వెంకటేశ్వర్లు, పరిగడుపు వెంకటేశ్వర్లు చిన్న, పరిగడుపు సూరయ్య, ఉబ్బల కృష్ణ,కంటిపూడి వెంకటేశ్వర్లు, పరిగడుపు మారయ్య,పైళ్ళ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ స్థాయి ర్యాంకులలో ప్రతిభ విద్యార్థులు

కల్లూరు ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి) : కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఒకటి,మూడు,ఐదు సెమిస్టర్ ఫలితాలలో ప్రతిభ డిగ్రీ కళాశాల కల్లూరు విద్యార్థినీ విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ ర్యాంకులు సాధించి విజయ ప్రభంజనం సృష్టించినారు.డిగ్రీ తృతీయ ఇయర్ బీఎస్సీ బిజెడ్సి 5వ సెమిస్టర్ లో పి.లావణ్య 9.34/10, వి.శ్రావ్య 9.17/10 ఎస్.కె ఫర్హాన 9.15/10 యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించారు. తృతీయ సంవత్సరం బి ఎస్ సి ఎం సి సి ఎస్ లో కే.కల్పన 8.19/10 ఎం.ప్రసన్న జ్యోతి 8.10/10 కె.నాగమల్లేశ్వరి 8.05/10, తృతీయ సంవత్సరం బీకాం పి.ప్రజ్ఞ తేజ 8.58/10 ఎం.ప్రియాంక 8.24/10, ద్వితీయ సంవత్సరం మూడవ సెమిస్టర్ బీఎస్సీ బిజెడ్ సి ఎం.గౌతమి 8.16/10, బీఎస్సీ ఎం సి సిఎస్ మూడవ సెమిస్టర్ ఆర్. ఉమారాణి 8.42/10,బిఎ మూడవ సెమిస్టర్ ఎండి.అఫ్రా 8. 44 /10 ,ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ బీకాం వి. ఉమాధనలక్ష్మి 8.23/10, ఎంపిసిఎస్ మొదటి సెమిస్టర్ జె.అఖిల 8.56/10 మార్కులు సాధించినారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరియు వారి యొక్క తల్లిదండ్రులను ప్రతిభ విద్యాసంస్థల సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు,ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్,ప్రతిభ డిగ్రీ కళాశాల,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి నాగేశ్వరరావు,ఆర్.ప్రసాద్ రావు,అభినందించినారు.

# పంట నష్టపోయిన రైతులకు 25 వేలు పరిహారం చెల్లించాలి

**- ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం - ఓటు వేసి మోసపోయాం అంటున్న ప్రజలు**



**కల్లూరు ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):** రబీ సీజన్లో సాగునీరు ఉండి పంటలకు నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండిపోవటానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని,నైతిక బాధ్యత వహించి ఎకరానికి 25 వేల పరిహారం చెల్లించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కల్లూరు పట్టణంలోని ప్రధాన సెంటర్ నందు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నామా,రవిచంద్ర మాట్లాడుతూ ఒక వైపు రైతులు సాగునీరు ఇవ్వండి పంటలు ఆదుకోండి అంటూ రైతులు ఆందోళన చెందుతుంటే కాలేశ్వరాన్ని బూసి చూపించినట్టు చూపించి సాగునీరు సముద్రపు పాలు చేసి పంటలు ఎండ పెట్టారని ఆరోపించారు.వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి ఏది అమలు చేయకపోవడంతో ప్రజల్లో ఈ ప్రభుత్వంపై నమ్మకం పోయిందని ఓటు వేసి మోసపోయామని నిరాసలో ఉన్నారని అన్నారు. పార్లమెంట్ లో బిజెపి ఎం పి నాలుగురు,కాంగ్రేస్ ఎం పి లు ముగ్గురు ఉన్నారు.ఏనాడు తెలంగాణ అభివృద్ధి కోసం మాట్లాడిన దాఖలాలు లేవని ఆరోపించారు.మేము తెలంగాణ రైతుల సమస్యలపై దర్నాలు చేస్తుంటే ఎగతాళి చేసేవారాని ఆరోపించారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని,500 లు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా కాలేశ్వరం లో అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చారని కానీ కాంగ్రెస్ పార్టీ దానిని ఆడం పెట్టుకొని రాజకీయం చేస్తుందని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ని అఖండ మెజారిటీ గెలిపించి కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని రైతులని,ప్రజలను కోరారు.

**రుణమాపిఎప్పుడు చేస్తారు?**

ఆదికారంలోకి వచ్చిన వెంటనే ఋణమాపి చేస్తామని చెప్పి వందరోజులైన ఎందుకు ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు.వర్షాలు పడకపోయిన పంటలకు నీరు ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు.సత్తుపల్లి డివిజన్ లో 1.50 మెట్రిక్ టన్నులు దాన్యాని సేకరించాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదికారంలోకి వచ్చినప్పుడు 7వేలు కోట్లు రైతుబంద్ కోసం ఉంచితే కాంట్రాక్ట్ కు ఇచ్చి రైతులకు మెండిచేయి చూపించారని ఆరోపించారు.రైతు భరోసా 15 వేలు ఎక్కడ? ఇదేనా మార్పు అని ఏద్దేవా చేశారు.ఇచ్చిన హామీలు ఆమలు చేయకపోతె కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పండని,పార్లమెంట్ ఎన్నిక్లలో బీ ఆర్ ఎస్ ను గెలిపించి నామ నాగేశ్వ రావు ను అధిక మెజారిటీ తో గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాలెపు రామారావు,జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్,బోబోలు లక్ష్మణరావు కాటమనేని వెంకటేశ్వరరావు,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి జర్పుల లీలావతి,నామ రాధమ్మ సిహెచ్ కిరణ్,తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు రెడ్డెం వీర మోహన్ రెడ్డి వెంకట్ లాల్, వియ్యం బంజర్ కనకాల వెంకటరావు లక్కినేని అలేఖ్య సత్తుపల్లి కొత్తూరు ఉమామహేశ్వరరావు వేంసూరు వెంకటేశ్వరరావు సంజీవరెడ్డి కంటే వెంకటేశ్వరరావు మిరియాల ప్రసాద్,మారోజు సురేష్ ఐదు మండలాల రైతు సోదరులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు రంజాన్ సందర్భంగా నిత్యావసర వస్తువుల పంపిణి

**సయ్యద్ మదార్ సాహెబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ సయ్యద్ ఇమామ్**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి :** పవిత్ర మాసం రంజాన్ పండుగను పురస్కరించుకొని రంజాన్ తోఫా పేరుతో నిత్యవసర వస్తువులను గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్టు సీఎం డి, సయ్యద్ మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ సయ్యద్ ఇమామ్ శనివారం తిరుమలాయపాలెం మండలం జింకలు గూడెం లో కుమారుడు సయ్యద్ ఖాసిఫ్ తో కలిసి పంపిణీ చేశారు. అంతకుముందు తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాలలో, కూసుమంచి మండలంలోని రాజుపేట గ్రామంలో 37 మంది మైనారిటీ కుటుంబాలకు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మొత్తం 800 నిత్యవసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. పండగను అత్యంత భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మైనారిటీలను ఆయన కోరారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. 2020, 2021 లో కరోనా సందర్భంగా ఈ తోఫా ను పంపిణీ చేయడం ప్రారంభించామని అప్పటినుండి ఇప్పటివరకు గత ఐదేళ్లుగా క్రమం తప్పకుండా నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద పిల్లలకు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్య, వైద్యం కోసం కూడా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నగర్ గ్రామ ప్రజలతోపాటు గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్ సిహెచ్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీగా తుక్కుగూడ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**కారేపల్లి, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తుక్కుగూడ జన జాతర బహిరంగ సభకు డిప్యూటీ సిఎం మల్లు భట్టవిక్రమార్క , వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఆదేశాల ప్రకారం సింగరేణి మండలం నుంచి భారీగా తరలి వెళ్లారు. కారేపల్లి మండల నాయకులు మేదరి టోనీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బారిగా తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ ,యువ నాయకుడు ధారావత్ వినోద్ కుమార్, సట్టు వీరభద్రం, తాజుద్దీన్, గుంపిడి నాగేశ్వరరావు, పాటి నరసయ్య, మాన్సింగ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, తరలి వెళ్లారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కారేపల్లి, ఏప్రిల్6, ప్రజాజ్యోతి**



సింగరేణి మండల బిజెపి నాయకులు తురక నారాయణ, కల్తీ రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రమైన సింగరేణి తో పాటు మండలం లోని అన్ని బూతులలో నిర్వహించారు. సింగరేణి గ్రామంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ 44 సంవత్సరాలుగా పనిచేస్తుందన్నారు. పార్టీ పిలుపుమేరకు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి మండలంలోని బూత్ లలో సహపంక్తి అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తురక కోటేశ్వరరావు, ఈసం భాస్కర్, చీమల శీను, దనసరి శ్రీను గారు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి జెడ్పి సీఈవో వినోద్

**కారేపల్లి, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి:**



సింగరేణి మండలంలో వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జెడ్పి సీఈఓ వినోద్ సూచించారు. సింగరేణి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయన ప్రత్యేక అధికారులతో, గ్రామపంచా యతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు శ్రద్ధ వహించాలన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి చేయవలసిన పనుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, ఆర్డబ్ల్యూఎస్ నరేందర్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.